# విలువిద్య

మన భారతదేశం అనేక కళలకు పుట్టినిల్లు. క్రూర మృగ సంయుతంబులైన ఘోరారణ్యంబులు మహత్తరమైన నదీనదంబులు, పుణ్యక్షేత్రాలు, ఋషీశ్వరులూ వేదవేదాంగాలుతో మన భారతదేశం విలసిల్లుచున్నది. మనకి మన ఋషీశ్వరులు ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదము, అధర్వణవేదము అను నాలుగు వేదాలను వరప్రసాదంగా ప్రసాదించియున్నారు. అందు యజుర్వేదమునకు ఉప వేదము ధనుర్వేదము. ధనుర్వేదములో మనకు విలువిద్యను గురించి సవివరంగా విశదీకరించబడినది.




పూర్వం ద్రోణాచార్యులు అర్జునకు ఈ ధనుర్విద్యను నేర్పించినట్లుగా పురాణాలు తెల్పుచున్నాయి. విలువిద్య అనగానే మనకు శ్రీరాముడు, ద్రోణాచార్యుడు, అర్జునుడు, ఏకలవ్యుడు మొదలగువారు జ్ఞప్తికి వస్తారు. పూర్వకాలంలో రాజులు తమ రాజ్యవిస్తారానికి రాజ్యంలో శాంతి భద్రతలు కాపాడటానికి సామాన్య పౌరులు తమ ఆత్మరక్షణకు ఈ విలువిద్య ఎంతగానో ఉపయోగపడింది. అయితే ప్రస్తుతం ఆధునిక మారణాయుధాల రాకతో ఈ విలువిద్య క్రమేపీ అంతరించి పోయింది. ఆ సమయంలో కలియుగార్జున బిరుదాంకిత శ్రీ గుండవరపు వెంకటప్పారావు గారివద్ద శిష్యరికం చేసి శ్రీ లింగంగుట్ల వెంకటేశ్వర రావు గారు ఈ విలువిద్యను అభ్యసించి రాష్ట్రంలోనే గాక యావత్ భారతదేశంలో తన విలువిద్యా కౌశల్యాన్ని ప్రదర్శించి కనుమరుగైపోతున్న ఈ కళకి జీవంపోశారు. చిరంజీవి లింగంగుట్ల సుబ్బారావు తన తండ్రివద్దనే వేదబద్ధమైన విలువిద్యను అభ్యసించి తండ్రిబాటనే ఎంచుకొని విలువిద్యను నమ్ముకొని ఈ కళ అంతరించిపోకూడదనే తలంపుతో రాష్ట్రంలోనూ, ఢిల్లీ, బెంగుళూరు, మైసూరు, మద్రాసు, భోపాల్, వారణాసి, ఝాన్సీ, గోవా మొదలగు ప్రాంతాలులో విలువిద్య ప్రదర్శనలు చేసి పెద్దలనుండి ఆశీస్సులు పొందియున్నారు.

శ్రీ సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ, సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్, తంజావూరు, సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్, నాగపూర్, భరతమునీ ఆర్ట్ అకాడమి, మదనపల్లి, విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖపట్టణం, మద్రాసు తెలుగు అకాడమీ, మద్రాసు వారి సౌజన్యంతో అనేక ప్రదర్శనలు ఇచ్చియున్నారు. ధనుర్విద్యలో ప్రదర్శించు అంశాలు.

(1) స్థిరలక్ష్యభేదనం (2) చరలక్ష్యభేదనం (3) పాదలక్ష్యభేదనం (4) మొగ్గవాలి వెనుకనున్న లక్ష్యాన్ని భేదించుట (5) సర్వాంగాసనం ద్వారా లక్ష్యభేదనం (6) శబ్దభేది (7) సప్తతాళ భేదనలు (8) మాయామయూర సంహారం (9) భక్రాకారచరలక్ష్యభేదనం

----------